మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వైద్యాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వ దవా ఖానలో వైద్య సిబ్బంది అందు బాటులో ఉండి మెరు గైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగ ళ వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవా ఖానను కలె క్టర్ తనిఖీ చేశారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంద ర్భంగా దవాఖానలో అసం క్ర మిత వ్యాధుల నివారణ (ఎ న్ సీడీ) విభాగాన్ని పరిశీలించారు. ప్రపంచ క్యాన్సర్ దినో త్సవం సందర్భంగా క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కొలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి అభినం దించారు. అదేవిధంగా క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్న సిబ్బంది, నర్సులను వైద్యా ధికారులను ప్రశం సా త్రాలతో అభినందించారు. అనంతరం దవాఖానలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లా డుతూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక డ్బం దీగా చర్యలు తీసు కోవాలన్నారు.

నవజాత శిశువుల మరణాలు అరికట్టాలి

జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశిం చారు. మంగ ళవారం కలెక్ట రేట్‌లో నవజాత శిశువుల మర ణాలను అరికట్టేందుకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి వైద్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. 2024జిల్లాలో నవజాత శిశు మర ణాలు సంభవిం చిన నాలుగు కేసులపై సంబం ధిత పీహెచ్‌సీ వైద్యులు, బాధి తులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. అనంతరం బాధితులతో మాట్లాడి వివరాలను తెలు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవ జాత శిశువుల మర ణాలు సంభవించకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా కార్య క్రమాల్లో డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, సూపరింటెం డెంట్ రంగారావు, గైనకాల జిస్టు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, డీసీపీవో రాంబాబు, వైద్యా ధికారులు సాయినా థ్‌రెడ్డి, అధికారులు, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టాక్స్ వసూళ్లు వేగవంతం చేయాలి

మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ వసూళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి వార్డు అధికా రులు, బిల్ కలెక్టర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలి టీలో పన్నులు కట్టని వారికి తక్షణం నోటీసులు ఇవ్వాలని అంతే కాకుండా పోస్టు ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. మొండి బాకా యిలు ఏవైతే ఉన్నాయో వాటిని ముందుగా వసూలు చేయాలని సూచించారు. ఇచ్చిన వినని వారి ప్రాప ర్టీపై చర్యలు తీసు కోవాలన్నారు. ప్రతిరోజు వార్డు అధికా రులు డోర్ టూ డోర్ వెళ్లి ప్రాపర్టీ , వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. ఈ రెండు నెలల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలన్నారు. టాక్స్ వసూళ్ల కోసం బ్లాక్‌ల వారీగా ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. కమ ర్షియల్ వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పురపాలక సంఘానికి అద్దెకిచ్చిన దుకాణాలు ఏమైనా ఉంటే వాటి అద్దెలు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. సమావే శంలో మున్సిపల్ కమిషనర్ వెంక టేశ్వర్లు , మున్సిపల్ అధి కారులు , వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

సూర్య నమస్కారంతో మానసికోల్లాసం

- యోగా జాతీయ శిక్షకురాలు దండు సుగుణ

మర్రికుంటలోని గిరిజన బాలికల గురుకులంలో యోగాసనాలు వేస్తున్న బాలికలు

వనపర్తి, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం సూర్య నమస్కారం చేయడంతో పూర్తి ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం, శారీరక ఎదు గుదల దృఢంగా ఉంటాయని యోగా జాతీయ శిక్షకురాలు దండు సుగుణ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని గిరిజన గురుకులం, మైనార్టీ రెసిడెన్సియల్, పట్ట ణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో మం గ ళవారం రథసప్తమి ప్రాధాన్యతను సుగుణ విద్యార్థులకు వివరించారు. ముందుగా విద్యార్థులతో యోగాసనాలను చేయించారు. దక్షిణాదిరా ష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగ డాన్ని రథసప్తమి సూచిస్తుందని, సూర్యుడు దైవంతో సమానమని, రోజు సూర్యనమ స్కారంతో ఎన్నో ఆరోగ్య ఉప యోగాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఉమాదేవి, సరస్వతి, పీడీలు కల్పన, నీలమ్మ, శిరీష, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మా భూములే నష్టపోతున్నాం

- కాల్వ పనులు వేరే చోటు చేపట్టాలని వినతి



చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేసిన గౌరిదేవిపల్లి, నాగపూర్ గ్రామాల రైతులు

రేవల్లి, ఫిబ్రవరి 4: పాల మూరు -రంగా రెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం జనవరి 22న విడుదల చేసిన జీవో 11 సంబంధించిన కాల్వ తమ గ్రామాల పరి ధిలో కాకుండా వేరోచోట చేప ట్టాలని మంగళవారం హైదరా బాద్‌లో నాగ పుల్, గౌరి దేవిపల్లి గ్రామాల రైతులు ప్ర ణాళికా సం ఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 200 ఎకరాలు, మిషన్ భగీరథ పథకం కోసం 50ఎకరాలు, పాలమూర్ రంగారెడ్డి కోసం 500 ఎకరాల భూమిని నాగ పుల్, గౌరి దేవిపల్లి, గ్రామస్తులు కోల్పో యామని, ఇప్పుడు డిండి లిఫ్ట్ ఇరి గేషన్ కూడా మా గ్రామాల పరిధి గుండా వెళ్తే మా భూములు మొత్తం కోల్పోయి కూలీలుగా మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాభూములకు రక్షణ కల్పించాని, ప్రభుత్వం విడుదల చేసిన జీవో రద్దు చేయాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మాదాసి కుర్వ కుల సర్టిఫికెట్ ఇవ్వాలని ధర్నా

మల్దకల్ రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మల్దకల్, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని రెవెన్యూ అధికారులు కులం కాని కులం సర్టిఫికెట్లు ఇస్తూ మాదాసి, మాదారి కుర్వలకు పూర్తి అన్యాయం చేస్తున్నారని జిల్లా మాదాసి, మాదారి కుర్వ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు పుల్లూరు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట మంగ ళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షుడు వెంక టేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని విద్యార్థులకు మాదాసి, మాదారి కురువ సర్టి ఫికెట్లు ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు విద్యార్థుల తల్లిదం డ్రులు దర ఖాస్తు చేసుకుంటే తాసీల్దార్లు కురవ అని సర్టిఫికెట్లు ఇస్తున్నాడన్నారు. ఇదేమని అడిగితే ఎలాంటి సమా ధానాలు వారి నుంచి రావడం లేదన్నారు. ఇలాగే అధికారులు కొన సాగిస్తే రాబోయే రోజుల్లో అన్ని మండల కేంద్రాల్లో రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలకు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన విన తిపత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ తిక్కయ్య, మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ తిక్కయ్య, తిరుమలేశ్, నర్సింహులు, తిమ్మప్ప, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

- ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త రామకృష్ణ బాబు

నర్సింగాపురంలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మదనాపురం, ఫిబ్రవరి 4 : వ్యవసాయంలో రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే ఖర్చులు తగ్గిం చొచ్చని ప్రొఫెసర్ జయ శంకర్ విశ్వవిద్యాలయం జీవ నియంత్రణల శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణబాబు అన్నారు. మండలంలోని నర్సింగాపురంలో బాల స్వామి అనే రైతు పొలంలో వేసిన మొక్కజొన్న, వంగ పంటలపై కేవీకే శాస్త్రవేత్తలు రాజేందర్‌రెడ్డి, సురేశ్‌కుమార్‌తో కలిసి జీవ నియంత్రకాలతో సస్యరక్షణ ప్రదర్శన క్షేత్రాలను మంగ ళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవ నియంత్రకాలతో సస్యరక్షణ చేయడం వలన పురుగు మందులు వాడే అవసరం ఉండదన్నారు. దీని వలన రైతు ఖర్చులు భారీగా తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు బాల స్వామి, మహ్మ ద్, మహేశ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

అయిజ : పోలీస్‌స్టేషన్ ఆవరణలో మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హన్మంతురెడ్డి

అయిజ, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి 14నెలలు అవుతున్నా పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని మాజీ సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు హన్మం తురెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సీఎం క్యాంప్ ఆఫీసు, మంత్రుల ఇండ్ల ముట్టడి, సెక్రటేరియట్ వద్ద నిరసన తెలపాలని రాష్ట్ర మాజీ సర్పం చుల సంఘం నిర్ణయం మేరకు హైదరా బాద్‌కు వెళ్ల డానికి సిద్ధమవుతున్న అయిజ మండల మాజీ సర్పం చుల సంఘం అధ్యక్షుడిని ఇంటి వద్ద పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా హన్మంతురెడ్డి మాట్లాడుతూ సర్కారు నిర్లక్ష్యంతో మాజీ సర్పం చులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. సర్పంచుల బిల్లులు చెల్లించే వరకు దశల వారీగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎస్సై శ్రీనివాసరావు సొంత పూచిక త్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో సమర సిం హారెడ్డి ఉన్నారు.

అప్రజాస్వామిక అరెస్టులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 4 : ప్రజాపాలనలో అప్రజా స్వామిక అరెస్టలకు పాల్పడడం దారుణమని సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పం చులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, న్యాయమైన సమస్యల సాధనకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బయల్దేరు తుండగా ఆర్డీవో కార్యాలయం ఎదుట మాజీ ప్రతిని ధులను పోలీసు లు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచుల పదవీ కాలం పూర్తయ్యి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పెం డింగ్ బిల్లులు పూర్తి చేయక పోవడంతో అష్టక ష్టాలు పడుతున్నామని వాపోయారు. అరెస్ట యిన వారిలో మాజీ సర్పం చులు గౌడనాయక్, జగదీశ్, సునిల్‌కుమార్ ఉన్నారు.

కులగణనలో బీసీ జనాభా తగ్గించే కుట్ర

- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 4: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గ ణనలో బీసీల జనాభా తగ్గించే కుట్ర ప్రభుత్వం చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. మంగళవారం బీసీల కులగ ణనను సమగ్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలు పునివ్వడంతో ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కేవలం బీసీ ఓట్ల కోసం కులగణన చేపట్టి ప్రభుత్వం తూ తూ మంత్రంగా సర్వే చేపట్టి 50శాతం పైగా ఉన్న బీసీ జనాభాను 42శాతం చూపెట్టడం విచారకరమన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇంకా 8 శాతం సర్వే జరగలేదని చెప్పడమే ఇందుకు ఉదాహరణ అని ఆరో పించారు. 10ఏండ్లలో కేవలం 2లక్షల జనాభా బీసీలు పెరిగారని చూపెట్టడం విడ్డూరమన్నారు. సమగ్ర కులగ ణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బీచుపల్లి యాదవ్, దేవర్ల నర్సింహ, అశో క్‌రెడ్డి ఉన్నారు.

వనపర్తిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ ఠాణాకు తరలించిన దృశ్యం

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

గోపాల్‌పేట, ఫిబ్రవరి 4 : సర్పం చుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని, దీనిపై మంగ ళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం తల పెట్టారు. నిరసన కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పం చులు పొడువు శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, నాయకులు ఎం.డీ మతీన్, కాశీనాథ్, శ్రీనివాసులును పోలీసులు అదుపులోకి తీసు కొని, పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అమరచింత, ఫిబ్రవరి 4 : రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. అమరచింత తాసీల్దార్ కార్యాల యాన్ని మంగ ళవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తాసీల్దార్ రవికుమార్ అందు బాటులో లేక పోవడంతో డిప్యూటీ తాసీల్దార్ రెడ్యానా యక్‌ను అడిగి వివరాలను తెలుసుకుని మాట్లా డారు. రెవెన్యూ అధికారులతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఫైర విలకు తావు లేకుండా తొందరగా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య ఉన్నారు.

పూడ్చిన మృతదేహానికి పోస్టుమార్టం

గట్టు, ఫిబ్రవరి 4 : మండలంలోని ఇందువా సిలో పూడ్చిన మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. దీనికి సంబంధించి వివరాల ప్రకారం కుర్వ వెంకటేశ్ కుమారుడు కుర్వ చిన్న వీరేశ్(30) కొద్ది రోజుల కిందట కర్ణాటకలోని జిలం గేరకి పనికి వెళ్లి అక్కడ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అయితే కుటుంబ స భ్యులు మృత దేహాన్ని తీసు కొచ్చి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా చిన్న వీరేశ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి కుర్వ వెంకటేశ్ జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తాసీల్దార్ సలీముద్దీన్, ఎస్సై కేటీ మల్లేశ్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి ఫోరెన్సిక్ ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో కుర్వ చిన్న వీరేశ్ మృత దేహనికి పోస్టుమార్టమ్ నిర్వ హించారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

అమరచింత, ఫిబ్రవరి 4 : మండలకేం ద్రంలోని ప్రభుత్వ దవా ఖానలో మంగ ళవారం కందూరు రాంరెడ్డి, దవాఖాన, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. రోగులకు వైద్యులు రూపశ్రీ, నిఖిత, అప్తామాలజీ వైద్యులు జ్యోతి కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అపరేషన్ అవసరమైన వారికి మహబూ బ్‌నగర్ కంటి దవాఖానకు రేఫర్ చేశారు. కార్యక్ర మంలో ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్‌గౌడ్, ఆదిలక్ష్మి, ఏఎ న్‌ఎంలు శారద, ఉమామా హేశ్వరి, ల్యాబ్ టెక్ని షియన్ రాజు, ఫార్మాసిస్ట్ జహంగీర్, రెడ్‌క్రాస్ వనపర్తి జిల్లా ఉపాధ్య క్షుడు సయ్యద్ కలాంపాషా పాల్గొన్నారు.

చట్టాల సద్వినియోగంతోనే మెరుగైన సమాజం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 4 : చట్టాల సద్విని యోగం తోనే మెరు గైన సమాజం రూపుదిద్దుకుంటుందని జడ్జి రజిని అన్నారు. మంగళవారం వనపర్తి మండలం పెద్దగూడెం బీసీ మహిళా గురుకుల విద్యార్థినులకు చట్టాలపై అవగా హన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజ రై మాట్లాడుతూ గృహ హింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, వరకట్న నిషేధ చట్టం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, కళాశాల నిర్వాహకురాలు స్వామి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కాలేజీలోనే చేరాలి

పెబ్బేరు, ఫిబ్రవరి 4 : పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరు గైన విద్య అందిస్తున్నామని పదో తరగతి తర్వాత విద్యార్థులు తమ కళాశాలలోనే చేరాలని విజ్ఞప్తి చేస్తూ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అడ్మిషన్ డ్రైవ్ పేరిట సోమవారం కంచిరావుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఇప్పటి నుంచే అన్ని పాఠశాలలను సందర్శించి పెబ్బేరు ప్రభుత్వ కళాశాలలో ఉన్న వస తులు, ఫలి తాల గురించి చెబుతున్నట్లు అధ్యాపకులు హన్మం తురెడ్డి, కృష్ణయ్య, నవీన్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

మాత్రలు తప్పనిసరి పంపిణీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సిద్ధప్ప

గద్వాలటౌన్, ఫిబ్రవరి 4 : 1-19సంవత్సరాల ప్రతి ఒక్కరికీ నులి పురు గుల నివారణ మాత్రలు తప్పనిసరి పంపిణీ చేయాలని ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప సూచించారు. ఈనెల 10వ తేదీన నులి పురు గుల నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కేంద్రంలోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో మంగ ళవారం అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ఆరోజు పంపిణీ చేయని వారికి తిరిగి 17వ తేదీ పంపిణీ చేయాలని సూచించారు. మాత్రలు పొడిచేసి నీటిలో కలిపి తీసు కోవచ్చునని, నమిలైన మింగవచ్చునని తెలిపారు. నులి పురు గులు ఉండటం కారణంగా ఎదుగుదల, రక్తహీనత, పోషకా హార లోపం, కడుపునొప్పి, వాంతులు, వికారం వంటి లోపాలు కనిపిస్తాయని తెలిపారు. వీటి నివారణ కోసం ఆల్బెండ జోల్ మాత్రలు తీసు కోవాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు తన్వీర్, ప్రసూనరాణి, రాజు, అధికారులు మధుసూద న్‌రెడ్డి, తిరుమ లరెడ్డి, వరలక్ష్మి పాల్గొన్నారు,

పీఎం కుసుమ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

- రూ.50కోట్లతో జిల్లాలో అభివృద్ధి పనులు
- టీజీఎస్‌పీడీసీఎల్ జిల్లా ఇన్‌చార్జి ఎస్ఈ తిరుపతిరావు

గట్టు సబ్‌స్టేషన్ పరిశీలిస్తున్న టీజీఎస్‌పీడీసీఎల్ ఇన్‌చార్జి ఎస్ఈ తిరుమల్‌రావు

గట్టు, ఫిబ్రవరి 4 : ఆసక్తిగల వారు పీఎం కుసుమ్ స్కీంను సద్విని యోగం చేసుకోవాలని విద్యు త్‌శాఖ ఎస్ఈ తిరుప తిరావె కోరారు. గట్టు సబ్‌స్టే షన్‌ను ఆయన మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టే షన్‌ను తనిఖీ చేసి సూచనలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం కోసం ఉద్దేశించబడిన పీఎం కుసుమ్ స్కీం అన్నివర్గాల ఆర్థికా భివృద్ధికి మంచి తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతు సమూ హాలు, కోఆప రేటివ్‌లు, పంచాయ తీలు, ఎఫ్‌పీవోలు, స్వయం సహాయక గ్రూపులు తదితరవి సద్విని యోగం చేసు కోవాలని కోరారు. సోలార్ ప్లాంట్ల ద్వారా 500కిలోవాట్ల నుంచి 2మెగావాట్ల వరకు విద్యుత్ ఉత్పాదన చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఒక మెగా వాట్ విద్యు త్తు ఉత్పత్తి చేయడానికి 2.5నుంచి 3ఎకరాల భూమి అవసరం అవుతుందని స్పష్టంచేశారు. పెట్టుబడిని సొంతంగా పెడితే పెద్దఎత్తున ప్రయోజనం చేకూరు తుందని ఎస్ఈ స్పష్టంచేశారు. విద్యుత్ విని యోగ దారులతోపాటు రైతులకు నాణ్యా మైన విద్యు త్తు అందించడానికి రూ.50కోట్లతో జిల్లాలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అవసరమయ్యే చోట్ల ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. రూ.కోటి వ్యయంతో మల్లా పురం-ఆలూరు మధ్య 11 కేవీ విద్యుత్ లైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. 11కేవీ విద్యుత్ లైన్‌లకు సంబంధించి 150ఆంప్స్ లోపే విద్యుత్ ఒత్తిడి ఉండేవిధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఈ తిరుప తిరావు స్పష్టంచేశారు. ఆయన వెంట ఏడీఈ గోవిందు, ఏఈ చిన్నయ్య పాల్గొన్నారు.

ఉల్లాసంగా .. ఉత్సాహంగా..

- అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు

అయిజ : ఉత్తనూర్‌లో పశుబల ప్రదర్శన పోటీల్లో పాల్గొన్న వృషభరాజములు

అయిజ, ఫిబ్రవరి 4 : అంత ర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు ఉల్లాసంగా.. ఉత్సా హంగా జరుగుతున్నాయి. మంగళవారం మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ధన్వంతరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఆరుపళ్ల విభాగం పశుబల ప్రదర్శన పోటీలు జరిగాయి. పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 12 జతల వృషభరాజ ములు తరలొచ్చాయి. విజేత వృషభరాజ ముల యజమానులకు నగదు బహుమ తులను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. బుధవారం న్యాకేటగిరి పశుబల ప్రదర్శన పోటీలు నిర్వ హిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలి పింది.

హోరా హోరీగా బాస్కెట్‌బాల్ టోర్నీ

ఉత్తనూర్‌లోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో బాస్కెట్‌బాల్ టోర్నీలో తలపడుతున్న డీబీఏ- కర్నూల్ జట్లు

అయిజ, ఫిబ్రవరి 4 : ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరుగుతున్న అంత ర్రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నీ తెలంగాణ, ఏపీ జట్లు హోరా హోరీగా తలపడుతున్నాయి. మండలంలోని ఉత్తనూర్ గ్రామంలోని ధన్వంతరి వేంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నీలో మంగళవారం లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. బుధవారం క్వార్టర్ ఫైనల్ పోటీలు జరుగనున్నాయి. గురువారం బాస్కెట్‌బాల్ టోర్నీ ముగుస్తుందని టోర్నీ కార్యదర్శి కొట్టం నీలిమ తెలిపారు. కార్య క్రమంలో సీనియర్ కోచ్ నయీముద్దీన్, రెఫరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దాత సహకారంతో విద్యార్థులకు అల్పాహారం

అమరవాయిలో పదోతరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేస్తున్న దాత మురళీధర్‌రెడ్డి

మల్దకల్, ఫిబ్రవరి 4 : మండలంలోని అమరవాయి జెడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట పాఠశాలలో అల్పాహారాన్ని అందించేందుకు దాత గ్రామానికి చెందిన ముర ళీధర్ రెడ్డిముందు కొచ్చినట్లు జీహె చ్‌ఎం నరేశ్ తెలిపారు. మంగ ళవారం నుంచి విద్యార్థులకు అల్పా హారం పంపిణీ కార్యక్రమం కొన సాగుతుందని జీహె చ్‌ఎం తెలిపారు. ప్రతి రోజూ ఉదయం విద్యార్థులకు అల్పా హారం అందజేస్తామన్నారు. దాతను ఉపా ధ్యాయులు, విద్యార్థులతో తల్లిదండ్రులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 4 : చేనేత అభయ హస్తం పథకంలో నేతన్న పొదుపు పథకం కోసం దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి, గద్వాల చేనేత , జౌళి శాఖ అధికారి గోవిందయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారు రంగులద్దడం, డిజైనింగ్, వైండింగ్, వార్పింగ్ తదితర సంబంధిత పనులు చేపట్టే కార్మికులు 15-50 ఏండ్ల వయసు మధ్య గల వారు ఈనెల 15వ తేదీలోగా నేతన్న పొదుపు పథకంలో దర ఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రతి నెలా సంపాదించిన వేతనాల నుంచి 8శాతం ఆర్డీ ఖాతాలో జమచేసి ప్రభుత్వం నుంచి వచ్చే 16 శాతం వేతనాలను ఆర్డీ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఆర్డీ 1,2 బ్యాంకులో తెరవాలని సూచించారు. వివరాలకు సహాయ సంచాలకులు గోవిం దును సంప్రదించాలని చెప్పారు.

ఎన్నికల సామగ్రి సరఫరాకు టెండర్ల ఆహ్వానం

వనపర్తి జిల్లాలోని 15 మండలాల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికల నిర్వహణకు అవసర మయ్యే ఎన్నికల సామగ్రి సరఫరాకు ఆసక్తి గల సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు తెలిపారు. టెండర్ దరఖాస్తు ఫారాలు విడివిడిగా ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జెడ్పీ కార్యాలయంలో టెండర్ దరఖాస్తులు చేసుకోవాలని, 10న టెండర్లు ఓపెన్ చేస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గల యజమానులు టెండర్ దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. అదేవిధంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పేపర్లు ముద్రించేందుకు అనుభవం కలి గిన ప్రింటింగ్ ప్రెస్ యజమానుల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నామని, దానికి కూడా దరఖాస్తులు విడివిడిగా ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు జెడ్పీ కార్యాలయంలో టెండర్లు ఉంటాయన్నారు.14న షీల్డ్ కవర్ల ద్వారా టెండర్లు ఓపెన్ చేస్తామని ఆసక్తి గల వారు వనపర్తి , మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో జెడ్పీ కార్యాలయంలో అంద జేయాలని చెప్పారు.

అన్ని వర్గాలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

గద్వాల జెడ్పీ సెంటర్,ఫిబ్రవరి 4 : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను విస్మరించి కార్పొరేట్ రంగాలకు కొమ్ముకా సేలా ఉందని జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య విమర్శించారు. జిల్లా కేంద్రంలోని టీజేఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లా డారు. దేశంలో రైతులు, కార్మికులు, శ్రామికులు, పేదల ఆకాం క్షలను విస్మరిస్తూ వ్యతిరేక బడ్జెట్ రూపొందించిందని ఆయన అన్నారు. రాష్ట్రం లక్షా ఆరవై వేల కోట్ల నిధులు కేటా యించాలని కోరితే బడ్జెట్‌లో ఒక్క పైసా కేటా యించలేదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ ప్రభాకర్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

ధరూర్ తాసీల్దార్‌గా భూపాల్ రెడ్డి

ధరూరు, ఫిబ్రవరి 4 : నూతన తాసీల్దార్‌గా భూపాల్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత తాసీల్దార్ వెంకటేశ్వర్లు ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ కావడంతో, కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న భూపాల్‌రెడ్డి బదిలీపై ఇక్కడి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన తాసీల్దార్‌కు సిబ్బంది, సామాజిక కార్యకర్త అంజిసాగర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

గట్టు తాసీల్దార్‌గా సలీముద్దీన్

గట్టు, ఫిబ్రవరి 4 : గట్టు తాసీల్దార్‌గా సలీముద్దీన్ నియమితులయ్యారు. కలెక్టరేట్ ఈ-సెక్షన్‌లో సూపరిం టెం డెంట్‌గా పనిచేస్తున్న ఆయన గట్టుకు బదిలీ అయ్యారు. ఇదివరకు గట్టు తాసీల్దార్‌గా పనిచేసిన సరితారాణిపై సస్పెన్షన్ వేటు పడడంతో కలెక్టరేట్‌లో ఏవోగా పనిచేస్తున్న వీర భద్రప్పకు గట్టు తాసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. కాగా వీరభద్రప్ప ఇటిక్యాలకు బదిలీ అయ్యారు. సలీముద్దీన్ వీరభద్రప్ప నుంచి బాధ్యతలను మంగళవారం స్వీకరించారు.

ఇటిక్యాల తాసీల్దార్‌గా భద్రప్ప

ఇటిక్యాల, ఫిబ్రవరి 4 : మండల తాసీల్దార్‌గా భద్రప్ప మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కలెక్టరేట్ కార్యాలయంలో ఏవోగా పనిచేసి ఇక్కడికి బదిలీపై రాగా ఇక్కడ తాసీల్దార్‌గా పనిచేసిన నరేందర్ కలెక్టరేట్ ఏవోగా బదిలీపై వెళ్లారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PM సూర్యఘర్
★ 78000/- రూ॥ల సబ్సిడీ, 360 యూనిట్లు నెలకు ఫ్రీ, SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సం॥ప్ర॥ NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748